www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య


తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | మంగళవారం 16, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 205 | పేజీలు: 08 | వెల: 5/

## టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచాలి

- నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి
- ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్



హైదరాబాద్,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు,రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సోమవారం అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం కలియతిరిగిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఇంజనీర్లను,వర్క్ ఏజెన్సీని పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు,నిర్మాణ సంస్థకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు.రాష్ట్ర ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కృత నిశ్చయంతో

మిగతా 2లో..







## జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై

# భారీగా అభ్యంతరాలు

- భారీగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేతలు
- ప్రధానంగా ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యేల అభ్యంతరం

హైదరాబాద్,డిసెంబరు15(వార్త వేదిక సూర్య): జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై భారీగా అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల శివారు ప్రాంతాలను విలీనం చేయడంతో 300 వార్డులు ఏర్పాడ్డాయి. అయితే దీనిపై అభ్యంతరాల స్వీకరణ సోమవారంతో పూర్తి అయ్యింది. ఈ క్రమంలో మంగళవారం బల్దియా ప్రత్యేక కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ కౌన్సిల్‌లో కార్పొరేటర్ల అభిప్రాయాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తీసుకోనున్నారు. తద్వారా వార్డులు పునుర్విభజన ఏమైనా ఉంటే చేస్తారు. ఇప్పటి వరకు 1,328 అభ్యంతరాలు వచ్చాయి. ఆదివారం ఒక్కరోజే 227 అభ్యంతరాలు స్వీకరించారు అధికారులు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ ఆఫీసుల్లో అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. 17వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలోనే వార్డుల విభజనపై అభ్యంతరాలు తెలపడానికి జీహెచ్ఎంసీకి క్యూ కట్టారు నగర ఎమ్మెల్యేలు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కార్పొరేటర్లతో మేయర్ గద్వాల విజయలక్ష్మి సమావేశం అయ్యారు. వార్డుల పునర్విభజన శాస్త్రీయంగా చేయాలంటూ మేయర్‌కు వినతిపత్రం ఇచ్చారు కాంగ్రెస్ కార్పొరేటర్లు. ఇవాళ మధ్యాహ్నం రెండు గంటలకు

మిగతా 2లో..



## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

- హైకోర్టులో రాంనగర్ వాసి పిటిషన్
- నేడు విచారణ జరపనున్న హైకోర్టు


హైదరాబాద్, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య): జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు.

మిగతా 2లో..

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

- 17న పోలింగ్... మూడ్రోజులపాటు మద్యం బంద్
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

హైదరాబాద్,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182





మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత

మిగతా 2లో..




## ఓటెయ్యడానికి రారాదె...




- నాన్ లోకల్ ఓటర్లను బ్రతిమలాడుతున్న అభ్యర్థులు.
- పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమే
- పల్లెల్లో విందుల సందడి జోరు

హైదరాబాద్/మోత్కూరు,(వార్త వేదిక సూర్య): గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఒక్క ఓటుకు కూడా సర్పంచ్ స్థానాలను తారుమారు చేసే శక్తి ఉంటుంది. దీంతో అభ్యర్థులు నాన్ లోకల్ ఓట ర్లకు ఫోన్లు చేసి సంప్రదిస్తున్నారు. మూడో విడతలో ఎన్నికలు నామినేషన్ వేసిన అభ్యర్థులు గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు ఉద్యోగ, వ్యాపారాల కోసం వలస వెళ్లిన వారికి ఫోన్ చేసి.. ఎన్నికల్లో సర్పంచ్‌గా, వార్డు మెంబర్‌గా నామినేషన్ వేసి పోటీలో నిలబడ్డామని పోలింగ్‌కి ఒక రోజు ముందు గ్రామానికి వచ్చి ఓటు వేసి వెళ్లాలని బ్రతిమిలాడు కుంటు న్నారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చి వెళ్లిపోవ



డానికి అయ్యే ఖర్చులు కూడా భరిస్తామని తెలియపరుస్తున్నారు.కొన్ని గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు ఓటర్లకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు చెబుతున్నారు.

### నాయకుల విందులు...

పంచాయతీ ఎన్నికలు అంటేనే గ్రామాలలో ఎన్నికల సందడితో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఓట్ల కోసం విందులు ఏర్పాటు చేసి అభ్యర్థులు తమ వైపు తిప్పుకుంటున్నారు. ఎన్నికలు జరిగే వరకు పూర్తి ఖర్చులు భరిస్తూ తమ వెంటతిరిగేలా చేస్తుంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రచారం నిర్వ హించి తమవెంట తిరిగిన వారికి ప్రత్యేకంగా నగదుతో పాటు విందులు ఏర్పాటు చేసి ఖుషీ ఖుషి చేస్తున్నారు.

### చివరి రోజు హెూరాహెూరీగా ప్రచారాలు

జిల్లా వ్యాప్తంగా సర్పంచ్, వార్డు స్థానాలకు జరుగుతున్న ఎన్నికలతో పల్లె

మిగతా 2లో..



## సినీ సంగీత చరిత్రపై చెరగని సంతకం

- సంగీతానికి, పాటకు ఎల్లలు లేవని నిరూపించిన స్వర మాంత్రికుడు
- 'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం' విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీధర్ బాబు


హైదరాబాద్,డిసెంబరు15(వార్త వేదిక సూర్య): భారతీయ సినీ సంగీత చరిత్రపై చెరగని సంతకం 'ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భారతీయ

మిగతా 2లో..

## పల్లెల్లో పట్టు కోల్పోయిన బిజెపి

### 3911 స్థానాల్లో గెలిచింది 6.5 శాతం

- కేవలం 236 స్థానాల్లోనే విజయం
- రెండు, మూడు జిల్లాల్లోనే ప్రభావం
- తక్కువ స్థానాలతో బిజెపికి ఘోర పరాభవం



హైదరాబాద్,డిసెంబరు15(వార్త వేదిక సూర్య): తెలంగాణ పంచాయతీ పోరులో కమలం వాడిపోయింది. తెలంగాణలో 8 మంది ఎమ్మెల్యేలు, మరో 8 మంది ఎంపిలు ఉన్న బిజెపి పల్లెల్లో మాత్రం పట్టుకోల్పోయింది. గ్రామ పంచాయతీలకు జరిగిన రెండు విడతల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలిచిన సీట్లలో కనీసం సగం కూడా సాధించలేక ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్నది. తొలి విడతలో దారుణంగా ఓటమిపాలైన బిజెపి కేవలం 189 పంచాయతీల్లో

మిగతా 2లో..

## పంచాయతీ ఎన్నికల్లో ప్రజాప్రభుత్వానికి ప్రజలు మద్దతు

- అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కడుతున్నారు
- వచ్చే పదేళ్లు కాంగ్రెస్ సర్కార్ కు డోఖా లేదు
- ప్రతి పక్షాల విమర్శలకు ప్రజల తీర్పు చెంపపెట్టు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తున్నది
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య): పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈనెల 11న జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లోకనగల్ మండలం దోరపల్లి గ్రామం సర్పంచ్‌గా గెలుపొందిన బక్క ఎల్లమ్మ సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపల్లి వీరసేనారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

కొత్త సర్పంచ్ ఎల్లమ్మను మంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పల్లెల్లో

మిగతా 2లో..

## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

- ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు



అమ్మాన్,డిసెంబర్15(వార్త వేదిక సూర్య): భారతీయ సంతతి భారత్-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు

భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక

మిగతా 2లో..

## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం

- సామాజిక తెలంగాణయే నా ధ్యేయం
- యువత, మహిళలకు రాజకీయ అవకాశాలు రావాలి
- నాణ్యమైన, మెరుగైన ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందాలి
- కాంగ్రెస్ సర్కార్ అన్ని రంగాల్లో అట్టర్ ప్లాప్ అయ్యింది
- రేవంత్ పాలన పై ప్రజలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారు
- హైదరాబాద్ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారు
- ట్విట్టర్ (ఎక్స్) లో నెటిజన్లతో ఇంటరాక్షన్
- ఆస్క్ కవిత కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు
- (ట్విట్టర్) ఎక్స్ ట్రెండింగ్ లో నంబర్ వన్

హైదరాబాద్,డిసెంబరు15(వార్త వేదిక సూర్య): సామాజిక తెలంగాణయే తన లక్ష్యమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో తాము పోటీలో ఉంటామని చెప్పారు. సోమవారం ఆస్క్ కవిత హ్యాష్ ట్యాగ్ పై ట్విట్టర్ (ఎక్స్) లో పలువురు నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు ఆమె వివరంగా సమాధానాలు ఇచ్చారు. తెలంగాణ విషయంలో తన విజన్, జాగృతి భవిష్యత్ కార్యాచరణ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు సహా పలు ప్రశ్నలను నెటిజన్లు సంధించారు. వాటికి కవిత ఇచ్చిన సమాధానాలు. ట్విట్టర్ (ఎక్స్) పొలిటిక్స్ విభాగంలో ఆస్క్ కవిత ఇంటరాక్షన్ నంబర్ వన్ గా నిలిచింది.

### 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం

సామాజిక తెలంగాణ తన ధ్యేయమని కవిత తెలిపారు. యువత, మహిళలు వారికి నచ్చిన రంగాల్లో అవకాశాలు పొందాలని...అందుకు వారిని



ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. యువత, మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. కొత్త పార్టీకి సంబంధించి అడిగిన ప్రశ్నకు క్లారిటీ ఇచ్చారు. 2029 ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు సూచించిన పేరునే పార్టీకి పెడుతామన్నారు.

మిగతా 2లో..



## బీఆర్ఎస్ తిరగబడితే శాంతిభద్రతలు అదుపులో ఉండవ్

- ఎల్లారెడ్డిలో కాంగ్రెస్‌పై కేటీఆర్ కన్నెర్ర
- ఎస్పీకి ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని కోరిన కెటిఆర్
- మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఫోన్లో మాట్లాడిన కేటీఆర్
- కామారెడ్డి ఎస్పీతోనూ ఫోన్లో మాట్లాడిన కేటీఆర్
- ప్రభుత్వానికి కెటిఆర్ హెచ్చరిక

హైదరాబాద్,డిసెంబరు15(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు క్షిణిస్తున్నాయని, ఆ పార్టీ నాయకుల గుండాగిరి రోజురోజుకూ శృతిమించుతోందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం

మిగతా 2లో..

## బాధ్యతలు స్వీకరించిన బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్

- సీనియర్ల అభినందన వెల్లువ

ఢిల్లీ: బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయిన నితిన్ నబిన్ పార్టీ జాతీయ కార్యాలయంలో సీనియర్ల అభినందనల నడుమ పదవీ బాధ్యతలు స్వీకరించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఆయనను సాదరంగా ఆహ్వానించి కుర్చీలో కూర్చోబెట్టారు.

### మీ పదవీకాలం విజయవంతం కావాలి : అమిత్ షా

ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కూడా నితిన్ నబిన్‌ను అభినందించారు. "బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు




చేపట్టిన నితిన్ నబిన్‌కు అనేకానేక అభినందనలు. మీ నాయకత్వంలో సంస్థ

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. మూడో విడతలో మొత్తం 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే.. ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధిస్తుండగా.. మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతున్నారు. అంతేకాకుండా.. కొన్ని కొన్ని చోట్ల ఓట్లు సమంగా రావడంతో అభ్యర్థులు చివరకు టాస్ తో విజయం సాధిస్తున్నారు.

## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్–జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఐ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

# పల్లెల్లో పట్టు కోల్పోయిన బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

గెలుపొందింది. రెండో విడతలోనూ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నికలు జరిగిన 3,911 స్థానాల్లో కేవలం 236 స్థానాల్లో (6.5 శాతం) మాత్రమే బిజెపి మద్దతుదారులు విజయం సాధించగలిగారు.ఆదిలాబాద్, మంచిర్యాల మినహా మిగిలిన ఏ జిల్లాలోనూ బిజెపి కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. రెండు విడతల్లో ఆ పార్టీ కేవలం 435 స్థానాలతో సరిపెట్టుకున్నది. రెండు విడతల్లో స్వతంత్ర అభ్యర్థులు 1,161 స్థానాల్లో గెలుపొందారు. అందులో సగం కూడా బిజెపి కి రాకపోవడం కమలనాథుల దయనీయస్థితికి అద్దంపడుతున్నది. కేంద్ర మంత్రి బండి సంజయ్ నియోజకవర్గమైన కరీంనగర్‌తోపాటు ఎంపి ఈటల గతంలో ప్రాతినిధ్యం వహించిన హుజూరాబాద్‌లోనూ బిజెపి మద్దతుదారులు ఓటమిపాలవడం చర్చనీయాంశమైంది. మరో ఎంపి రఘునందన్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్‌లో కనీసపోటీ ఇవ్వక పోవడంతో బిజెపి ఉనికి ప్రశ్నార్థకమైంది. బిఆర్ఎస్ పని అయిపోయిందని, ప్రత్యామ్నాయం తామేనని ఊదరగొట్టే బిజెపి రాష్ట్ర నేతల మాటలు కేవలం వట్టివేనని రెండు విడతల పంచాయతీ ఎన్నికల ఫలితాలతో ఖరారయిపోయింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 30 శాతానికిపైగా ఓట్లు సాధించడం, 8 సీట్లలో గెలుపొందడం గాలివాటమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మున్ముందు తెలంగాణలో ఆ పార్టీ ప్రభావం నామమాత్రమేని పేర్కొంటున్నారు.

## టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉందని అన్నారు. అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ 12,14,060 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 1196 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామని, ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి శాఖ మంత్రి రెగ్యులర్ గా నిర్మాణ పురోగతిపై మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే పూర్తి నాణ్యతతో స్ట్రక్చరల్ వర్క్ పూర్తయిందని,95శాతం బ్రిక్ వర్క్, ప్లాస్టరింగ్ పూర్తయిందని, 60శాతం , ఫ్లోరింగ్, పెయింటింగ్ వర్క్స్ 50శాతం మేర పూర్తయి వేగంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. మొత్తంగా టిమ్స్ అల్వాల్ పనులు 70శాతం శాతం పూర్తయ్యాయని చెప్పారు. 2026 మార్చి చివరి నాటికి అన్ని రకాల పనులు పూర్తయి,ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీర్లను, వర్క్ ఏజెన్సీని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఆదేశించారు. ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అన్నారు. రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ చేస్తానని అందరూ అలెర్ట్ గా పనిచేస్తూ..ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట ఆర్ అండ్ బి సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి,లింగారెడ్డి,పలువురు ఈ.ఈ, డి.ఈ లు ఫీల్డ్ ఇంజనీర్లు,ఆఇఅ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

### పేదలను, రాష్ట్రాలను వంచిస్తున్న కేంద్రం

### కొత్త చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి: సీతక్క

హైదరాబాద్,డిసెంబర్15(వార్త వేదిక సూర్య): మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ' వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందని విమర్శించారు.

## జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై భారీగా అభ్యంతరాలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నేతృత్వంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కలవనున్నారు. నగర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు. వార్డుల విభజనపై అభ్యంతరాలు తెలపనున్నారు. జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వార్డుల విభజనపై తమకు కన్ఫ్యూజన్ ఉందని తెలిపారు. డీ లిమిటేషన్‌పై అభ్యంతరం తెలపడానికి కమిషనర్‌ను కలిశామని వెల్లడించారు. కనీసం తమకు సమాచారం లేకుండానే, ఎమ్మెల్యేల అభిప్రాయం లేకుండానే డీ లిమిటేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డీ లిమిటేషన్‌పై కార్పొరేటర్లలో ఆవేదన ఉందని చెప్పుకొచ్చారు. తమ అభ్యంతరాలు మేయర్, కమిషనర్‌కి లిఖిత పూర్వకంగా ఇచ్చామని వివరించారు. జీహెచ్ఎంసీ విస్తరణ జరగడం బాగుందని.. కానీ తమకు కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని వాటిని పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు. డివిజన్ల విభజనపై ఎలాంటి సమస్యలు ఉన్నాయనే అంశాలు గుర్తించామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కొన్ని డివిజన్‌లలో ఎక్కువ ఓట్లు మరికొన్ని డివిజన్‌లలో తక్కువ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రతి విషయాన్ని మేయర్, కమిషనర్‌లకు వివరించామని అన్నారు. కౌన్సిల్‌లో అభ్యంతరాలపై వివరంగా చర్చిస్తామని తెలిపారు. వార్డులు మార్పు చేయడానికి ఏం అవకాశం ఉందో గుర్తించాలని అన్నారు. హద్దులు తెలియకుండా అధికారులు వాటిని ఖరారు చేశారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు.

# ఓటెయ్యడానికి రారాదె...

(మొదటి పేజీ తరువాయి)

పోరు రసవత్తరంగా సాగుతోంది. ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ గ్రామాల్లో బరిలో నిలిచే నేతలు ఎవరికి వారు గెలుపు దిశగా ముందుకు సాగుతున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఏ అవకాశాన్ని కూడా వదులు కోకుండా ప్రచారానికి వినియోగించుకుంటున్నారు. ఏ కుటుంబంలో ఎక్కువ ఓట్లు ఉన్నాయో.. ఎవరిని ఎక్కువ సార్లు కలిస్తే తమకే ఓట్లు పడతాయో వారి వెంటే ఉంటున్నారు. ప్రతీ ఒక్కరిని ఆప్యాయతతో పలుకరిస్తూ ముందుకు సాగుతున్నారు.

ఉదయం 5 గంటల నుంచే అభ్యర్థుల తిప్పలు గ్రామాలలో ఓట్లు రాబట్టుకునేందుకు నామినేషన్ వేసిన అభ్యర్థులు నానా తిప్పలు పడుతున్నారు. ఉదయం 5 గంటల నుంచే ఇళ్లల్లోకి వెళ్లి పలకరించి ఓటు అభ్యర్థిస్తున్నారు. గతంలో ఏవైనా గొడవలు ఉన్నా.. ఎన్నికల వేళ మాత్రం వారితో అన్యోన్యంగా కలిసి మాట్లాడుతున్నారు. గతంలో జరిగిన విషయాలను మర్చిపోయి ఎన్నికల్లో తమకు ఓటు వేయాలని వేడుకుంటున్నారు.

# సినీ సంగీత చరిత్రపై చెరగని సంతకం

(మొదటి పేజీ తరువాయి)

14 భాషల్లో... 40వేలకు పైగా పాటలు పాడి, పాటకు ఎల్లలులేవని నిరూపించిన స్వర మాంత్రికుడు అని కొనియాడారు. తరాలు మారినా, ఆయన పాట నిత్యనూతనంగా ప్రతీ తెలుగు హృదయాన్ని తట్టి లేపుతూనే ఉంటుందన్నారు. 'ది మ్యూజిక్ గ్రూప్





హైదరాబాద్' ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడితో కలిసి సోమవారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సంగీత ప్రపంచంలో రారాజుగా... పాటల పల్లకిలో నెలరాజుగా.. అమర గాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మనందరి గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు. కేవలం గాయకుడిగా మాత్రమే కాదు... నటుడిగా, సంగీత దర్శకుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా మనల్ని అలరించారన్నారు. తెరపై కనిపించే నటులే పాడుతున్నారా అని అనిపించేలా పాడటం ఆయనకు మాత్రమే సాధ్యమయ్యిందన్నారు. ఆయన గొంతులో పలికిన ప్రతి పాటలో ఒక భావం, ఒక జీవం ఉండేదన్నారు. నూతన కళాకారులను ప్రోత్సహించడంలో, కొత్త సంగీత పోకడలను స్వాగతించడంలో ఎప్పుడూ ముందుండేవారన్నారు. ఈ రోజు మనం ప్రారంభించుకున్నది కేవలం విగ్రహం మాత్రమే కాదని, అది సంగీతానికి, నిబద్ధతకు, వినయానికి ప్రతీక అన్నారు. అపారమైన సంగీత సంపదను, ఆయన పాటించిన ఉన్నతమైన విలువలను అది మనకు నిరంతరం గుర్తు చేస్తుందన్నారు. కళలను ప్రోత్సహించేందుకు, కళాకారులను గౌరవించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బండారు దత్తాత్రేయ, రామచంద్రరావు, డా.కేఐ వరప్రసాద రెడ్డి, ఎస్పీ చరణ్, శుభలేఖ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తిరగబడితే శాంతిభద్రతలు అదుపులో ఉండవ్

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన అమానుష ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ నేతలు భౌతిక దాడులకు తెగబడటం పిరికిపంద చర్య అని మండిపడ్డారు.

బీఆర్ఎస్ తిరగబడితే పరిస్థితి వేరేలా ఉంటుంది..

రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగితే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని, ప్రజలు, కార్యకర్తలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని కేటీఆర్ హెచ్చరించారు. అదే జరిగితే రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చట్టం తన పని తాను చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు. గాడి తప్పిన కాంగ్రెస్ నేతలను కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులదేనని ఆయన చెప్పారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సోమార్పేట్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలో బీఆర్ఎస్ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బిట్ల బాలరాజు, ఫలితాల తర్వాత తన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి ఇంటి ముందు కూర్చుని ఉన్నారు. ఈ క్రమంలో ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి (స్థానిక మండల అధ్యక్షుడు సాయిబాబా బాబాయి) ట్రాక్టర్‌తో అక్కడకు వచ్చి బీభత్సం సృష్టించారు.

“కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది.. నన్ను ఎవరు ఏం చేయలేరు” అంటూ విర్రవీగుతూ.. నిల్చున్న వారిపైకి ట్రాక్టర్ ఎక్కించి ఢీకొట్టారు. ఈ దాడిలో బీఆర్ఎస్ అభ్యర్థి బాలరాజుతో పాటు ఆయన అనుచరులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు.

మాజీ ఎమ్మెల్యేతో జాజాల సురేందర్ కేటీఆర్ ఆరా

ఈ విషయం తెలుసుకున్న వెంటనే కేటీఆర్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. పార్టీ వారికి అండగా ఉంటుందని, అధైర్యపడవద్దని భరోసా కల్పించారు.

ఎస్పీకి ఫోన్.. కఠిన చర్యలకు డిమాండ్

అనంతరం కామారెడ్డి జిల్లా ఎస్పీకి కేటీఆర్ స్వయంగా ఫోన్ చేశారు. సోమార్పేట్ ఘటనను వివరించి, బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “అధికారం ఉంది కదా అని కాంగ్రెస్ నేతలు హత్యాయత్నాలకు పాల్పడుతుంటే పోలీసులు చూస్తూ ఊరుకోవాలా?” అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్

(మొదటి పేజీ తరువాయి)

మరింత పటిష్టమవుతుందని, నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా వెళతాయని నేను విశ్వసిస్తున్నాను. మీ పదవీకాలం విజయవంతం కావాలని కోరుకుంటున్నాను” అని అమిత్ షా అన్నారు.

### మీ నాయకత్వంలో సంస్థ మరింతగా విస్తరిస్తుంది:నడ్డా

ఈ సందర్భంగా నడ్డా తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు. “బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్‌కు హృదయపూర్వక అభినందనలు. మీ నాయకత్వంలో సంస్థ మరింతగా విస్తరిస్తుందని, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రతి పౌరుడికి చేరువ చేస్తారని నేను విశ్వసిస్తున్నాను. మీ పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, మీ సంస్థాగత నైపుణ్యాలు బీజేపీ ప్రజాసేవ, దేశ నిర్మాణ ప్రయాణానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయి. బీజేపీ ప్రభుత్వ సంక్షేమ విధానాలను, పార్టీ సిద్ధాంతాలను మీరు మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలరు. మీ నూతన బాధ్యతలకు, విజయవంతమైన పదవీకాలానికి నా శుభాకాంక్షలు” అని నడ్డా పేర్కొన్నారు.

# బిజెపి నుంచి కూతురు సర్పంచ్ బిఆర్ఎస్ నుంచి తండ్రి ఉప సర్పంచ్

జనగామ,డిసెంబరు15(వార్త వేదిక సూర్య): రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో పలు ఆసక్తికర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వెంకిర్యాలలో బీజేపీ బలపరిచిన గొల్లపల్లి అలేఖ్య సర్పంచ్‌గా విజయం సాధించగా, ఆమె తండ్రి గొల్లపల్లి పర్శయ్య ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.

ఉప సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యులు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు సమానంగా మద్దతు పలకడంతో సర్పంచ్ అలేఖ్య తన ఓటును బీఆర్ఎస్ మద్దతుదారుడైన తన తండ్రి గొల్లపల్లి పర్శయ్యకు వేయడంతో బీఆర్ఎస్ ఉప సర్పంచ్‌గా తండ్రి, సర్పంచ్‌గా కుమార్తె గెలుపొదడం విశేషం.

# పంచాయతీ ఎన్నికల్లో ప్రజాప్రభుత్వానికి ప్రజలు మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి,సంక్షేమానికి ప్రజలు పట్టం కడుతున్నారనీ అన్నారు. ప్రజల్లో స్పందన చూస్తుంటే వచ్చే పదేళ్లు కాంగ్రెస్ సర్కార్ కు డోఖా లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ పసలేని ఆరోపణలను ప్రజలు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు, సన్న బియ్యం, సన్న వడ్లకి బోనస్, ఉచిత బస్సు, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహి ళలకు చేయూత, విద్యా, వైద్యానికి పెద్దపీట వంటి కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం ప్రజల్లో ఆదరణ చూరగొన్నదని అన్నారు.

ప్రతిపక్షాల విమర్శలకు ప్రజల తీర్పు చెంపపెట్టు లాంటిదని మంత్రి అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తున్న దనీ, తెలంగాణ రైసింగ్ నినాదంతో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నదని చెప్పారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు వేమిరెడ్డి రవీందర్ రెడ్డి, కదారి శంకర్, మన్నెం శ్రీనివాస్, భైరగోని దుర్గయ్య, మన్నెం మల్లేష్, మాదగోని సైదులు, బక్క రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సాధికారిత సాధించాలంటే మెరుగైన, నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందాలని అన్నారు. తెలంగాణలో తల్లితండ్రులు పిల్లల చదువుకోసం ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా ఉండే పరిస్థితి రావాలన్నారు. ఉద్యోగాలు, స్కిల్, భద్రత మూడింటిలో దేనికి ప్రాధాన్యం ఇస్తారని ప్రశ్నించగా... యువతకు ఉద్యోగాలు కల్పించటమే తన ప్రథమ ప్రాధాన్యమని చెప్పారు. ఉద్యోగాలతో పాటు వారికి భద్రత కూడా కల్పించాలన్నారు. సామాజిక న్యాయం కోసం జాగృతి పోరాటం కొనసాగుతుందన్నారు. క్రమంగా జాగృతిని చాలా బలంగా తయారు చేస్తామని చెప్పారు. త్వరలోనే జాగృతి మెంబర్ షిప్ డ్రైవ్ కూడా ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా మేము వేసిన కమిటీల్లో ఇప్పటికే అన్ని వర్గాలకు అవకాశం ఇచ్చామని చెప్పారు.

### కాంగ్రెస్ పాలన పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

రేవంత్ రెడ్డి పరిపాలన గురించి పలువురు నెటిజన్లు కవిత ను ప్రశ్నలు అడిగారు. రేవంత్ పాలన ఎలా ఉందన్న ప్రశ్నకు ఆమె సమాధానం ఇచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కాంగ్రెస్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవటంతో లక్షలాది మంది విద్యార్థులు చదువులకు దూరం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం ఆడపిల్లల చదువుకు మరణశాసనంగా మారిందన్నారు.

ఇక రైతుల ఆత్మహత్యలు చాలా బాధకరమని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక వరుసగా రైతుల ఆత్మహత్యలు కొనసాగటం బాధకరమన్నారు. ప్రభుత్వం చేతగాని, నిర్లక్ష్య వైఖరిని ఇది నిదర్శనమని చెప్పారు. ఇక ఫార్మా సిటీ కోసం తీసుకున్న భూముల్లో ఫ్యూచర్ సిటీ అంటూ హడావుడి చేయటంపై మండిపడ్డారు. తర్వలోనే అక్కడి రైతులకు మద్దతుగా పోరాటం చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక సింగరేణి సంస్థను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎంఎస్ తో కలిసి సింగరేణి కోసం ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు. హైదరాబాద్ లో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవటంపై కవిత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వెస్ట్ సిటీ పై పెట్టిన శ్రద్ధ, ఈస్ట్ సిటీ ని సిటీ అభివృద్ధి చేయటంలో పెట్టలేదన్నారు.

### చిరంజీవి అభిమానిని..

కవిత వ్యక్తిగత అభిరుచులకు సంబంధించి పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. రామ్ చరణ్ గురించి ఒక్క మాటలో చెప్పాలని అడగగా...చాలా హంబుల్ గా ఉండే వ్యక్తి. మంచి డ్యాన్సర్ అన్నారు. ఐతే తాను చిరంజీవి అభిమానిని అని...చిరంజీవి తర్వాతే రామ్ చరణ్ అన్నారు. చిన్నప్పుడు ఎర్రమంజిల్ లో గడిపిన క్షణాలు తనకు చాలా సంతోషానిచ్చాయని అన్నారు. ఐతే రాజకీయాలు కాకుండా ఏదైనా బిజినెస్ పై దృష్టి పెట్టాలంటూ ఓ నెటిజన్ సూచించగా... అందుకు కవిత కూల్ గా అన్సర్ చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి చాలా నెగిటివ్ ఉంటుందని దాన్ని పట్టించుకోకుండా మంచిగా ఆలోచించాలని సూచించారు.

### ట్విట్టర్ ట్రెండింగ్ లో టాప్

ఆస్క్ కవిత ఇంటరాక్షన్ గంటన్నర పాటు సాగింది. వందలాది మంది ట్విట్టర్ (ఎక్స్) లో ప్రశ్నలు అడిగారు .. కవిత వారికి సమాధానాలు ఇచ్చారు. సోమవారం ట్విట్టర్ (ఎక్స్) పాలిటిక్స్ విభాగంలో ఈ ఇంటరాక్షన్ నంబర్ వన్‌గా నిలిచింది.

# మార్చినెల సేవా టిక్కెట్లు 18న ఆన్‌లైన్‌లో టిటిడి విడుదల

తిరుమల,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య): భక్తుల సౌకర్యార్థం 2026 మార్చి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల కోటాను ఈ నెల 18న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ లక్కీడిప్ కోసం 20న ఉదయం పది గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అంగప్రదక్షిణ టోకెన్లను ఇదే విధానంలో నమోదు చేసుకున్నాక ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా జారీచేస్తారు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. 22న ఉదయం పది గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు, వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.

23న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను విడుదల చేస్తారు. 24న ఉదయం పదింటికి ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్ల కోటా, మధ్యాహ్నం మూడింటికి అదదె గదుల బుకింగ్ కోటా అందుబాటులో ఉంటుంది.

## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

(మొదటి పేజీ తరువాయి)

దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగలశారం వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునఃపరిశీలించాలని కోరారు. జీహెచ్ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్ఎంసీలో పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించలేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జీహెచ్ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది.






## పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు

**కోరుట్ల, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** కోరుట్లలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధు యాష్కిగౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం రోజున ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాట నాయకుడు మధు యాస్కి గౌడ్ గారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వ్యక్తి మధు యాష్కి గారు అని అన్నారు. పార్లమెంట్ లోపల పార్లమెంటు బయట తెలంగాణ సమాజంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించారని నాయకులు అన్నారు. పార్లమెంట్లో తెలంగాణ బిల్లు ఆమోదింప చేయడంలో ప్రముఖ పాత్ర వహించారని నాయకులు అన్నారు ఈ ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎం, డి రిజ్వాన్,రియాజ్,ఎం. డి నజు,ఉప సర్పంచ్ సూరినేని అరుణ్ రావు, మంద రంజిత్ మ్యాదరి లక్ష్మణ్,చిట్యాల లక్ష్మీనారాయణ తెడ్డు విజయ్, అమీర్, ముకేశ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## భారీ మెజార్టీతో కాసుల అంజయ్య గౌడ్ గెలుపు

### నేడు 804 ఓట్ల మెజార్టీతో గెలుపు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాసుల అంజయ్య గౌడ్ 804 భారీ మెజార్టీతో గెలుపొందారు. సమీప



బిఆర్ఎస్ అభ్యర్థి పై విజయం సాధించారు. 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అంజయ్య కేవలం మూడు ఓట్ల స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు. ఓడినచోట భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా విజయోత్స ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని , ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు . తన గెలుపు కోసం సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా నాయకులు తడక వెంకటేష్, కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు పాకమల్లేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, జూలూరు ఇంచార్జ్ భారత లవకుమార్, పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు . కాసుల అంజయ్య గౌడ్ ఘన విజయం సాధించడం పట్ల మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు .

## ఆదరించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

- సర్పంచ్ అభ్యర్థి ఉమా రమేష్
- ప్రచారంలో దూసుకుపోతున్న ఉంగరం గుర్తు
- మాటలు చెప్పే మనిషిని కాదు ,చేతల్లో చేసి చూపిస్తా
- గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన కర్తవ్యం
- గ్రామ పంచాయతీ నుంచి వచ్చే ప్రతి నెలసరి జీతం ను గ్రామపంచాయతీ ఖజానా లో జమ చేస్తా

**అడ్డగూడూర్ డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** అడ్డగూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్లలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఒక బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న అంటూ సర్పంచ్ అభ్యర్థి కడారి ఉమా రమేష్ ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని చింతలగడ్డ




రామాలయం వీధి, బస్టాండ్, మరిగడ్డ ఎస్సీ బస్తి అన్ని ప్రాంతాల్లో సర్పంచ్ అభ్యర్థిగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో భాగంగా ప్రజలు కడారి ఉమా రమేష్ కు గ్రామ బ్రహ్మరథం పట్టారు. ఏ ఒక్క జనాన్ని కదిలించిన ప్రతి ఒక్కరు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు స్వచ్ఛందంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఉమా రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు ఏలాంటి అభివృద్ధి జరగలేదని,




ప్రజలకు ఎన్నో సమస్యలు ఉన్నాయని, నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే విడుతలవారీగా గ్రామాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడెపు పాండు,కూరాకుల వెంకన్న, గూడెపు బాబు,మారిశెట్టి మల్లేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వాసాలమర్రి సర్పంచ్ ఎన్నికల
# బ్యాలెట్ బాక్స్‌లో ఓటు మిస్సింగ్ కలకలం

**ఓట్ల లెక్కింపులో జరిగిన అవకతవకలు, మిస్సైన బ్యాలెట్, అర్ధరాత్రి డ్రా నిర్వహణ, చివరికి కాంగ్రెస్ పార్టీ మద్దతున్న అభ్యర్థికి విజయం కట్టబెట్టడంపై తీవ్ర ఆరోపణలు**

**తుర్కపల్లి, డిసెంబర్ 15 (వార్త వేదిక సూర్య):** వాసాలమర్రి గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో జరిగిన మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జిల్లా రాజకీయాల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఓట్ల లెక్కింపులో జరిగిన అవకతవకలు, మిస్సైన బ్యాలెట్, అర్ధరాత్రి డ్రా నిర్వహణ, చివరికి కాంగ్రెస్ పార్టీ మద్దతున్న అభ్యర్థికి విజయం కట్టబెట్టడంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళిత ఈ ఎన్నికల్లో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనగా మొత్తం 1234 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా 2 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండటంతో మొత్తం 1236 ఓట్లు లెక్కించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు అకస్మాత్తుగా 14 ఓట్లను ఇన్వాలిడ్‌గా ప్రకటించడం, అనంతరం ఒక ఓటు మిస్సింగ్ అయిందని వెల్లడించడం అనేక అనుమానాలకు తావిచ్చింది. లెక్కింపులో పాల్గొన్న అభ్యర్థుల లెక్కల ప్రకారం, ఆ మిస్సైన ఓటు లెక్కలోకి వచ్చి ఉంటే ఫలితం స్పష్టంగా తేలేదని బాధిత వర్గం ఆరోపిస్తోంది. అయితే ఉద్దేశపూర్వకంగానే ఆ ఓటును పక్కన పెట్టి, మిగిలిన రెండు అభ్యర్థులకు 609 – 609 ఓట్లు సమానంగా ఉన్నట్లు ప్రకటించి డ్రా పరిస్థితిని సృష్టించారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడే అసలు వివాదం మొదలైంది. డ్రా ప్రక్రియను నిర్వహించే ముందు అభ్యర్థుల సంతకాలు తీసుకోకపోవడం, ఎన్నికల నిబంధనలను పూర్తిగా పాటించకపోవడం, అలాగే పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నప్పటికీ అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో డ్రా నిర్వహించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. చివరకు డ్రా పేరుతో కాంగ్రెస్ పార్టీ మద్దతున్న అభ్యర్థిని విజేతగా ప్రకటించడం రాజకీయ దుమారాన్ని రేపింది. ఈ ఘటనలో మరో సంచలన అంశం ఏమిటంటే...

తదుపరి రోజు కౌంటింగ్ హాల్‌ను పరిశీలించిన సమయంలో



కిటికీ వెనుక భాగంలో మిస్సైన బ్యాలెట్ పేపర్ లభ్యమవడం. ఆ బ్యాలెట్‌పై కత్తెర గుర్తుతో ఓటు వేసిన స్పష్టమైన గుర్తు ఉండటం మరింత అనుమానాలను బలపరిచింది. ఈ ఓటును లోపల ఉన్న అధికారులు లేదా అభ్యర్థికి సంబంధించిన మద్దతుదారులు ఉద్దేశ పూర్వకంగా దాచినట్లుగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ మొత్తం పరిణామాలు ఉమా నవీన్ కుమార్ గారి విజయం అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే జరిగాయన్న ఆరోపణలకు బలం చేకూర్చుతున్నాయి. ప్రజలు వేసిన ఓటు విలువను కాలరాసేలా, ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసేలా అధికారులు వ్యవహరించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనపై బాధిత అభ్యర్థులు మరియు వారి మద్దతుదారులు సోమవారం రోజు జిల్లా కలెక్టర్‌కు, ఎన్నికల ఇంచార్జ్ ఎంపీడీవోకు, అలాగే రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు అధికారికంగా వినతిపత్రాలు సమర్పించారు. మిస్సైన ఓటు



అంశంపై స్వతంత్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని, అలాగే రీ–కౌంటింగ్ లేదా రీ–పోలింగ్ నిర్వహించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. వాసాలమర్రి గ్రామంలో ఈ వ్యవహారం తీవ్ర చర్చకు దారితీస్తుండగా, గ్రామ ప్రజలు మాత్రం ఒకే మాట చెబుతున్నారు ఓటే మాయం అయితే ప్రజాస్వామ్యానికి అర్థం ఏముంటుంది ఇప్పుడు ఈ ఘటనపై అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో, న్యాయం ఎవరి వైపు నిలుస్తుందో వేచి చూడాల్సి ఉంది. వాసాలమర్రి పంచాయతీ ఎన్నికలు ఇక కేవలం గ్రామ రాజకీయాలకే పరిమితం కాకుండా, ఎన్నికల పారదర్శకతపై పెద్ద ప్రశ్నగా మారాయి.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం

### ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా : ఇంద్రకంటి మంజుల వెంకటేష్ గౌడ్

- గ్రామానికి అంబులెన్స్ జిమ్ సెంటర్ గ్రంథాలయం ఏర్పాటు చేస్తా
- ప్రజలకు ఏ సమస్య రాకుండా అండగా ఉంటా
- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తా
- సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భారీ మెజార్టీంచాలి గెలిపించాలి
- సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ ఇంద్రకంటి మంజుల వెంకటేష్ గౌడ్

**మహేశ్వరం, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇంద్రకంటి మంజుల వెంకటేష్ అన్నారు. సిరిగిరి పురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇంద్రకంటి మంజుల వెంకటేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

సర్పంచ్‌గా గెలిస్తే అభివృద్ధి కార్యక్రమాల గురించి ఓటర్లకు వివరిస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రచారం చివరి దశకు చేరుకుండడంతో మరింతగా ప్రచారం ముమ్మరం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న అభివృద్ధి గురించి వివరిస్తూ ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మంజుల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్,సిసి రోడ్లు, వీధిలైట్లు బస్సు సౌకర్యం, మౌలిక వసతులు కల్పిస్తామని




ఓటర్లకు హామీ ఇచ్చారు.

గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని మంజుల వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్‌గా గెలిపిస్తే.. గంగారం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

- గ్రామంలో హనుమాన్, పోచమ్మ గుడి గ్రామ పంచాయతీ బిల్డింగ్ కట్టిస్తా
- గ్రామంలో స్ట్రీట్ లైట్లు సీసీ రోడ్లు డ్రైనేజీ వాటర్ మౌలిక వసతులు కల్పిస్తా
- పేద ప్రజలకు ఇలాంటి కష్టం రాకుండా అండగా ఉంటా
- గతంలో చేసిన అభివృద్ధి చూసి ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలి
- బ్యాట్ గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- గంగారాం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వీర నాయక్

**మహేశ్వరం, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** గంగారం గ్రామాన్ని తిరుగులేని అభివృద్ధి చేస్తానని గంగారాం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వీర నాయక్ అన్నారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మహేశ్వరం మండల కేంద్రం గంగారం గ్రామంలో గంగారాం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వీర నాయక్ ఎన్నికల ప్రచారాన్ని భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వీరా నాయక్ కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి వీర నాయక్ మాట్లాడుతూ గతంలో సర్పంచిగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని పెండింగ్లో ఉన్న సమస్యలు కానీ అభివృద్ధి గెలిచిన వెంటనే ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తానని వీరా నాయక్ అన్నారు.

గ్రామంలో హనుమాన్ దేవాలయం,పోచమ్మ గుడి, గ్రామ పంచాయతీ బిల్డింగ్, అయ్యప్ప స్వాములకు సన్నిధానం కట్టిస్తానని వీరా నాయక్ హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజ్ వాటర్ పలు అభివృద్ధి కార్యక్రమాలు గెలిచిన వెంటనే ప్రజలకు చేస్తానని అన్నారు.

గ్రామంలో ప్రజలకు మంచి చెడు అన్నిటికీ ముందు ఉంటానని ప్రజలతో మమేకమై ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ ప్రజలకు అండగా ఉంటానని వీరా నాయక్ అన్నారు

ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ప్రజల ముందుకు వచ్చానని ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వీరా నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థికి అంతటి భగవంత్‌కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి మద్దతు

**మోత్కూరు, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మోత్కూరు మండలం పాలడుగు జనరల్ స్థానం అయినప్పటికీ బీసీ బిడ్డగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంతటి భగవంత్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున బీసీ రిజర్వేషన్ సాధన సమితి పక్షాన మద్దతు తెలియజేయన్నట్లు బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం నాడు పాలడుగు గ్రామంలోని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న భగవంత్‌ను బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో 70% పైగా బీసీలు ఉన్నప్పటికీ చట్టసభలలో బీసీలు 20% కూడా దాటడం లేదన్నారు. స్థానిక ఎన్నికల ద్వారానే గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతి ఎన్నికలలో బీసీలు గెలుపే లక్ష్యంగా పోటీచేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్ నాయకులు పారిపల్లి శేఖర్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి: గోదా శ్రీరాములు

**వలిగొండ,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** స్థానిక సంస్థల ఎన్నికలలో దుప్పల్లి గ్రామంలో సిపిఐ సర్పంచ్ అభ్యర్థి కామ్రేడ్ జావిద్ పాషా, వార్డు సభ్యులు కన్నబోయిన పృధ్వీరాజ్, మామిడికాయల నరసింహ, ఆరూరి సంతోష, సిరబోయిన చంద్రకళ, ఒంటరి పోరులో అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. గ్రామస్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమ్యూనిస్టు పార్టీ కృషి చేయవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సోమవారం దుప్పల్లి గ్రామంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో గోద శ్రీరాములు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మాట్లాడుతూ వెనుకబడిన ఈ గ్రామానికి ప్రధానమైన మూడు రహాదారులు ఒకటి దుప్పల్లి స్టేజి మెయిన్ రోడ్డు నుండి ఊర్ల వరకి,రెండవది దుప్పల్లి ఊర్ల నుండి మధిర ఎర్రకాలువ వరకు, మూడవది దుప్పల్లి ఊర్లో నుండి గోపరాజుపల్లి స్టేజి వరకి బీటీ రోడ్లు వేయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామంలో సిసి రోడ్లు పూర్తి చేయవలసిన అవసరం ఉందని, మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారితో ఫోన్లో సంభాషించి రోడ్లు వేయాలని కోరగా వారు స్పందించి తప్పకుండా బీటీ రోడ్లు వేయడానికి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దీటి నరసయ్య , సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి



మహేష్, శాఖ కార్యదర్శి కట్ల యాదగిరి, నాయకులు కన్నబోయిన తాతయ్య, బాలగోని సత్యనారాయణ, నరిగె యాదయ్య, నోముల నరసయ్య, కన్నబోయిన రాములు,పూదూరి అశోక్, రాపోల్ పవన్,మారోజు నరసింహాచారి,మెట్టు లక్ష్మీనారాయణ, కట్ల సామేలు, స్థిరబోయిన శంకర్, బాలగోని రాజు, అశోక్, దిటీ హరిబాబు, అంతటి రాము తదితరులు పాల్గొన్నారు.





## రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం..

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

**ఉమ్మడి నల్లగొండ డి సి సి బి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**


**మోటకొండూరు ,చాడ, ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం**

**గత పాలనలో కేసీఆర్ అభివృద్ధి చూసి ఓటు వేయండి**

**మోటకొండూరు,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని రాబోయే కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఉమ్మడి న నల్లగొండ జిల్లా డి సి సి బి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డి గూడెం, చాడ, మోటకొండూరు గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, గత బి ఆర్ ఎస్ కాలంలో చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదని అన్నారు.ప్రజలు రాష్ట్రంలో మళ్ళీ కే సి ఆర్ పాలన కావాలని కోరుకుంటు న్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చలేదని అన్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు న్యాయం జరిగిందని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచినదని,రైతు బందు,రైతు బరోస లాంటి అనేక పథకాలు అమలు చేస్తుందని అని అన్నారు.ప్రజాస్వామ్యంలో అందరికి ప్రచారం చేసుకునే హక్కు ఉందని ప్రచారంలో ఆటంకం కలిగిస్తె తగిన గుణపాఠం చెప్పుతామని,బి ఆర్ ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులు ముత్తి రెడ్డి గూడెం కాటిక రవి, ఛాడ పబ్బతి శ్రీదర్ రెడ్డి, మోటకొండూరు వడ్డెబోయిన శ్రీలత శ్రీనివాస్ లని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, గాదగాని మాణిక్యం, బోట్ల యాదయ్య, మహమూద్,సుదర్శన్, మాజీ సర్పంచులు ఆడెపు విజయ స్వామి, బి ఆర్ ఎస్ నాయకులు గంగరబోయిన రమేష్,ఈరగాని శ్రీనివాసు, మల్ల సిద్దులు ,బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి : ఆర్డీవో కృష్ణారెడ్డి

**మోత్కూరు, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** పంచాయతీ మూడో విడత లో ఈనెల 17న జరగనున్న పంచాయతీ ఎన్నికలలో అధికారులు ఏలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్డీవో ఎం.. కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల రిటర్నింగ్ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి జోనల్ అధికారులు, స్టేజి టు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు ఎన్నికలలో తీసుకోవాల్సిన సూచనలు పాటిస్తూ, పోలింగ్ కేంద్రంలో ఉండాల్సిన పోలింగ్ సామాగ్రి అన్నింటిని చెక్ చేసుకుని పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజున తమకు కేటాయించిన గదులలో ఇతర ఏ చిన్న కాగితం ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. పోలింగ్ ముగిసిన తదుపరి నుంచి ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను 45 రోజుల వరకు భద్ర పర్చాలని, ఇటీవల నల్లగొండ జిల్లా చిట్యాల మండలం చిన్నకాపర్తిలో బ్యాలెట్ పేపర్లు బయట పడటంతో 8 మంది అధికారులు సస్పెన్షన్ కు గురయ్యారని, ఈ విషయాన్ని (ఘటన)





గుర్తుంచుకొని రిటర్నింగ్ అధికారులు అప్రమతంగా ఉండాలని సూచించారు.5 ఓట్లతో గెలుపు, ఓటములు వచ్చినప్పుడు రీకౌంటింగ్ అభ్యర్థులు కోరే అవకాశం ఉంటుందని, ఇలాంటి సమయంలో అధికారులు తొందరపడవద్దని, అత్యవసరమైతే తనను సంప్రదించాలని కోరారు.16వ తేదీ ఉదయం 8 గంటల లోపు ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణకై ఎన్నికల సామాగ్రి కేంద్రమైన వై.జే ఫంక్షన్ హాల్కు అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.అనంతరం పంపిణీ,స్వీకరణ (డిస్ట్రిబ్యూ షన్- రిసెప్షన్) కేంద్రమైన వైజే ఫంక్షన్ హాల్ ను సందర్శించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బాలాజీ నాయక్, తహశీల్దారు పి. జ్యోతి,ఎం.ఈ.ఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆర్ ఐ. సుమన్, వైద్యాధికారి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# సర్పంచ్‌గా గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**నాంచారి పేట టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బెల్లి మల్లేష్ యాదవ్**

**సర్పంచ్‌గా గెలిస్తే గౌరవం వేతనం కూడా గ్రామ అభివృద్ధికి కేటాయిస్తా**

**గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా**

**మోటకొండూరు, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్త అని మోటకొండూరు మండల నాంచారిపేట గ్రామ బి అర్ ఎస్ అభ్యర్థి బెల్లి మల్లేశ్ యాదవ్ అన్నారు . సోమావారం వారు గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహింస్తూ తమ కత్తెర గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ అధికార పార్టీ బలంతో గ్రామ ప్రజలని ప్రలోభాలకు గురి చేసి గెలవాలని చూస్తుందని అన్నారు.నేను ఎలాంటి స్వార్థం లేకుండా సేవ చేయడానికి ముందుకు వస్తున్న అని అన్నారు.నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్త అని అన్నారు.అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామం అభివృద్ధి అవుతుంది అనుకోవడం అపోహ అని అన్నారు.అలాంటి మాటలు గ్రామస్తులు నమ్మొద్దని సూచించారు.ఎవ్వరూ సర్పంచ్ అయిన కూడా గ్రామ నిధులు గ్రామానికి నేరుగా వస్తాయని దాంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.ఇంకా నేను సర్పంచ్ గా గెలిస్తే నాకు వచ్చే గౌరవ వేతనాన్ని కూడా గ్రామ అభివృద్ధికె కేటాయిస్తానని తెలిపారు.

నాంచారిపేట గ్రామస్థులు ఒక్క అవకాశం నాకు ఇవ్వాలని నా కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అలాగే బి అర్ ఎస్ వార్డు సభ్యులను కూడా గెలిపించాలని అన్నారు. బి ఆర్ ఎస్ గ్రామ అద్యక్షుడు కంది వెంకట్ రాం రెడ్డి,పైల్ల సత్యనారాయణ రెడ్డి, పైల్ల దయాకర్ రెడ్డి, పిసరి మల్లారెడ్డి, ముసుకు పుల్ల రెడ్డి, మల్లేశ్, పోతగాని వెంకటేశ్, నర్సింహులు, రఘుపతిరెడ్డి, ఇస్తారి, నారాయణ రెడ్డి,హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.






# బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా బలపర్చిన మధుసూదన్ యాదవ్ గెలిపించండి

**మోత్కూరు, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాలడుగు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగాఎన్నికల్లో పోటీ చేస్తున్న గుదే మధుసూదన్ యాదవ్ ను గెలిపించాలని బీసీ జేఏసీ మండల నాయకులు పోచం సోమయ్య గ్రామ ప్రజలను కోరారు సోమవారం నాడు బి.జె.పి నాయకులు ఇంటింటీ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ మధుసూదన్ యాదవ్,బీసీ బిడ్డ యువకుడు, విద్యావంతుడు. గ్రామ సమస్యల పట్ల అవగాహన కల్గిన వ్యక్తినని. పేర్కొన్నారు.అదే విధంగా మండలం లోని అన్ని ప్రభుత్వ అధికారులతో సంబంధాలు సత్సంబంధాలు కల్గి ఉన్నాయని, నీతి, నిస్వార్థపరుడని, సర్పంచ్‌గా గెలిపిస్తే పాలడుగు గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తారని అన్నారు అనంతరం మధుసూదన్ "ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తీగల శ్రీధర్ గౌడ్, పల్లపు సాయికుమార్, బరిగెల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# భాజపా అభ్యర్థులను గెలిపించండి

**భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య**

**మోత్కూరు, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న భాజపా ,మిత్రపక్షాలు బలపర్చిన అభ్యర్థులనే గెలిపించాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య కోరారు. సోమవారం నాడు మండలంలోని పాలడుగు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుదే మధుసూదన్ యాదవ్, పనకబండ లో వార్డు సభ్యులు పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేద ప్రజల కోసం



కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని , కేంద్ర నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలడుగు భాజపా సర్పంచ్ అభ్యర్థి గుదే మధుసూదన్ యాదవ్ , పనక బండ , పాలడుగు వార్డు సభ్యులు గా పోటీ చేసిన అభ్యర్థులు అల్లా శివప్రసాద్ కొంపల్లి గణేష్, సునీత, శ్యామల,నరేష్, కందిగట్ల అజయ్, గణేష్, రాధారపు మల్లేశం, బత్తిని కౌసల్య, పైళ్ళ మహాలక్ష్మి, భాజపా మండల ప్రధాన కార్యదర్శి పైళ్ళ సతీష్ కార్యదర్శి బత్తిని సతీష్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం, మండల్ నాయకులు మహేందర్, హరికృష్ణ , నవీన్, జినుకల శివ నాగరాజు కార్తిక్ జయరాములు జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్‌లో నల్లగొండ జిల్లా జట్టుకు ద్వితీయ స్థానం

**మోత్కూరు, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా పోటీలు రంగారెడ్డి జిల్లా తాండూరులో ఇటీవల జరిగాయి. ఈ పోటీల్లో నల్లగొండ జిల్లా జట్టు ద్వితీయ స్థానం చక్కటి ప్రతిభను కనబర్చిందని జిల్లా షూటింగ్ బాల్అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోత్కూరు వెన్నెల సోమవారం నాడు ఒక



ప్రకటనలో తెలిపారు. ఈ జట్టులో ప్రతిభ క్రీడాకారులకు త్వరలో ఉత్తర ప్రదేశ్ నిర్వహించే జాతీయస్థాయి పోటీలు పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో నల్లగొండ జిల్లా జట్టు ద్వితీయ స్థానం సంపాదించిన క్రీడాకారులైన కంది గట్ల దాసు., బోనాల మహేష్, నవీన్, కృష్ణ కుమార్ లను మన అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోత్కూరు యాదయ్య, క్రీడాకారుల జట్టు కోచ్ బి. శ్రీలత అభినందించారు.








## నకిరేకంటి సైదమ్మ"ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు విస్తృత ప్రచారం


**మోత్కూరు, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
మండలంలోని పనక బండలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపర్చిన నకిరేకంటి సైదమ్మబిబి రామ నర్సయ్య మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సోమవారం నాడు పనకబండలో విస్తృతంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి లు మాట్లాడుతూ గత పదేళ్ల బి.ఆర్. ఎస్ పాలనలో పేదలకు ఏం న్యాయం జరగలేదని,రాష్ట్రంలో నేడు ప్రజా పాలన వచ్చి రెండేళ్లు అయ్యిందని, ప్రతి నిరుపేదలకు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందాయని తెలిపారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ బల పర్చిన నకిరేకంటి సైధమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి నకిరేకంటి సైదమ్మ బిబి రామ నర్సయ్య, మాజీ సర్పంచ్ సూదగాని పాండు, పనకబండ, మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని ధర్మయ్య,గుండగోని రామచంద్రు గౌడ్ ,బుషిపాక నర్సయ్య ,బత్తిని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నాశ్వాస.. నా ధ్యాస సదర్శాపురం అభివృద్ధి కోసమే....

**బహుజన బిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వండి...**

**సదర్శాపురం గ్రామాన్ని అభివృద్ధిలో ఊహించని రీతిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా...**

**మోత్కూరు,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
నా శ్వాస, నా ధ్యాస సదర్శాపురం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వర్రె హరి ప్రసాద్ అన్నారు. సోమవారం నాడు మండలంలోని సదర్శాపురం గ్రామంలో ఇంటింటికి ముమ్మరం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామంలో అవసరమైనచోట సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి,



పారిశుద్ధ్యం ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. గ్రామంలో ప్రధాన కూడలిలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి వెలుగులు విభజించేలా చేస్తానని తెలిపారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందేలా చేస్తానన్నారు. గ్రామంలో ప్రతి సమస్యను తెలుసుకొని ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా మంత్రుల సహకారంతో సదర్శాపురం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని హరి ప్రసాద్ ప్రజలకు భరోసా కల్పించారు ఎన్నికల అధికారులు తన కేటాయించిన బ్యాట్ గుర్తుకే తమ అమూల్యమైన ఓటువేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు తీగల సైదులు , గ్రామస్తులు శ్రీశైలం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనుముకుల గ్రామ ఉప సర్పంచ్‌గా పడమటి మహిపాల్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** మండలంలోని కనుముకుల గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా పడమటి మహిపాల్ రెడ్డిని ఎన్ను కున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 6వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ బల పరిచిన అభ్యర్థి పడమటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల కొండల్ రెడ్డి ల మధ్య హెూరాహెూరీగా పోటీ జరిగింది. పడమటి మహిపాల్ రెడ్డి 18 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఒకటో వార్డు నుండి బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నూకల దేవి, ఏకగ్రీవం జరిగింది. 4 వార్డ్ నుండి కట్కూరు చంద్రశేఖర్ గౌడ్ , 7 వార్డ్ నుండి షేక్ షరీఫా , 8 వార్డు మంచాల శంకర్ లు గెలుపొందారు. వార్డ్ మెంబర్ల మద్దతుతో ప్రముఖ లాయర్, చౌటుప్పల్ లాయర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అయినా పడమటి మహి పాల్ రెడ్డిని గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు .



## మండలంలో ఉపసర్పంచ్‌లు వీరే

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
భూధాన్ పోచంపల్లి మండలం లోని 18 గ్రామాల్లో ఉప సర్పంచ్ ల ఎన్నిక జరిగింది . ఇంద్రియాల, జిబ్లక్ పల్లి, మెహర్ నగర్, గ్రామాల్లో ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది. మండలంలోని అంతమ్మ గూడెంలో బండ మురహరి , భీమనపల్లి లో గంగాదేవి గురవయ్య , దంతూర్ లో బింగి పూజ, దేశ్ ముఖిలో నూకల అశోక్, ధర్మారెడ్డి పల్లి లో కొమి రే కిరణ్ కుమార్, ధోతి గూడెంలో బద్దం వెంకటరెడ్డి , గౌస్ కొండలో వాకిట బాల్ రెడ్డి, జగత్ పల్లిలో బొబ్బల జైపాల్ రెడ్డి, జలాల్ పూర్ లో కేసారం మధుసూదన్ రెడ్డి, జూలూరులో దాసరి నరసింహ, కనుముకులలో పడమటి మైపాల్ రెడ్డి, కప్రాయపల్లిలో మార్గం వెంకటేష్, పెద్దగూడెంలో శేఖర్ రెడ్డి, పెద్ద రావులపల్లి లో వర్కాల భానుచందర్, పిలాయిపల్లి లో బంధారపు లక్ష్మణ్ , రామలింగంపల్లిలో రమావత్ రాజు నాయక్ , శివారెడ్డి గూడెంలో చిలుకల సంతోష్, వంకమామిడిలో బొమ్మగోని పరమేష్ లు ఎన్నికయ్యారు. కాగా ఇంద్రియాల, జిబ్లక్ పల్లి, మెహర్ నగర్ గ్రామాల్లో ఉప సర్పంచ్ ల ఎన్నిక జరగలేదు. అధికారుల అనుమతితో ఎన్నిక జరగాల్సి ఉంది.







# స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేసే వారినే సర్పంచ్‌గా గెలిపించండి

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**దుర్శగాని పల్లి,వర్టూరు,గడ్డగోల్లల బావి**

**మోటకొండూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం**

**మోటకొండూరు, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
స్థానికంగా ఉండి ప్రజలకు సేవ చేసే నాయకులని సర్పంచులుగా గెలిపించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు ఆయన సోమవారం మోటకొండూర్ మండలంలోని చందేపల్లి మధిర గ్రామం దుర్శగాని పల్లి సర్పంచ్ అభ్యర్థి బోట్ల నగేష్, వర్టూరు గట్టికొప్పుల సరిత మచ్చేందర్,చాడ మధిరే గ్రామం గడ్డగోల్లల బావి సర్పంచ్ అభ్యర్థి ఆకుల శ్రీనివాస్,మోటకొండూర్ గ్రామా సర్పంచ్ అభ్యర్థి భూమండ్ల జయమ్మ శ్రీనివాస్‌లకు మద్దతుగా ఎన్నికల ప్రచార సభలలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉండి ప్రజలకు సమర్ధ వంతంగా సేవలు అందించే నాయకులను సర్పంచ్ గా గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ గతంలో రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయారని ఈ ఎన్నికలలో సర్పంచ్‌గా గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.
గొంగిడి మహేందర్ రెడ్డి మా గురువు అని ఆయన త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని జ్యోస్యం చెప్పారు. మోటకొండూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థికి పూర్తిస్థాయిలో మద్దతు తెలియజేయడం లేదని లో లోపల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని గెలిపించేందుకు కృషి చేస్తున్నాడని పెర్కొన్నారు.గొంగిడి సునీత ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మోటకొండూరు కు రానివ్వని నాయకులకు ఎలా మద్దత్తు తెలుపుతాడని అన్నారు. మోటకొండూరు భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, వర్టూర్ సరిత మచ్చెందర్,చందెపల్లి బోట్ల నాగేష్, చాడ ఆకుల శ్రీనివాసులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకులు కంకాల వెలందర్ ,మాజీ జెడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు, బిజెపి రాష్ట్ర నాయకులు తిరుమల్ రెడ్డి ,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జయరాములు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండు రంగం గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్ ,గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి చేస్తా : మంద రాజు

- ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా సర్పంచ్ అభ్యర్థి మంద రాజు
- గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు ఉచితంగా ఆటో సౌకర్యం కల్పిస్తా
- గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- టూత్ పేస్ట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- గోల్లూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మంద రాజు

**మహేశ్వరం, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం, మండలం ,గోల్లూరు గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని గోల్లూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మంద రాజు అన్నారు. గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం గోల్లూరు గ్రామంలో గోల్లూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మంద రాజు పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన గొల్లూరు గ్రామంలో గ్రామ ప్రజలు మహిళలతో ర్యాలీ నిర్వహిస్తూ






ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు ఆరోగ్య ఇబ్బందులు ఉన్నందున ఈ రెండు మూడు నెలలకు ఒకసారి ఉచిత హెల్త్ క్యాంపు పెట్టిస్తానని అలాగే సౌకర్యం లేనందున ఉచితంగా ఒకరికి ఆటో కొని ఇస్తానని దాంతో ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి టూట్ పేస్ట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజాభివృద్ధి విషయంలో రాజు పడకుండా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని సమస్య పరిష్కారం కోసం నేను గెలిచిన వెంటనే పరిష్కారం చేస్తానని మంద రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి

**వలిగొండ, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి పద్మ అనంతరెడ్డి ఆదివారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అరూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వాకిటి పద్మా అనంతరెడ్డి బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సుక్క ముత్యాలు విజయం దుందుభి మోగించిన సందర్భంగా సోమవారం డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో అరూరు గ్రామం నుండి భారీ ర్యాలీగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసం వరకు చేరుకొని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సుక్క ముత్యాలు తో పాటు వార్డ్ మెంబర్లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, ఉప సర్పంచ్ గొట్టేటి సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు రేఖ మచ్చ గిరి యాదవ్ ,కసిరబోయిన మచ్చగిరి యాదవ్ ,వేముల అనిల్ ,పులగూర్ల మచ్చ గిరి, కేదారి మనిషా నరేష్, ఎలిమినేటి సురేష్, బాలరాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అండర్ 17 విభాగంలో తైక్వాండో బ్లాక్‌బెల్ట్ సాధించిన మాస్టర్ తైక్వాండో క్లబ్

**కోరుట్ల, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లో ఈ నెల 12,13, 14 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తైక్వాండో నేషనల్ పూమ్సే రిఫరీ సెమినార్ మరియు డాన్ ప్రమోషన్ టెస్టులో మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల మెట్పల్లి అకాడమీకి చెందిన పది మంది ఫైటర్స్ తైక్వాండో ప్లేయర్స్ అండర్ 17 విభాగంలో తైక్వాండో బ్లాక్ బెల్ట్ ను ప్రముఖ సౌత్ కొరియన్ మాస్టర్ వాన్ యాంగ్ లీ ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ 8th డాన్ ఇంటర్నేషనల్ తైక్వాండో డైరెక్టర్ ఎట్ సౌత్ కొరియా ఎంబసీ మెంబర్ చేతుల మీదుగా స్వీకరించారని మాస్టర్ తైక్వాండో క్లబ్ ఫౌండర్, తైక్వాండో నేషనల్ కోచ్ నేషనల్ రిఫరీ అయిన నావనంది రమేష్ తెలిపారు. ఇంత చిన్న వయసులో అండర్ 17 విభాగంలో అత్యంత కష్టసాధ్యమైన తైక్వాండో బ్లాక్ బెల్ట్ను సాధించడం చాలా గొప్ప విషయం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు... తైక్వాండో బ్లాక్ బెల్ట్ సాధించిన ప్లేయర్స్ వరుసగా నావనంది జశ్వంత్ , పోగుల అమిత్యా, పోకతోటి రిశ్వంత్, బర్మా రిషిత , చెలివేరి అశ్విక, పారిపెల్లి మణికంఠ, భూక్య అశ్విత్ , మ్యాన విశ్వక్ , కొంద్ర ధన్విన్, గోనె సంజయ్ లను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి, టి ఎస్ టి ఏ ప్రెసిడెంట్ ముతా శ్రీనివాస్, టీఎస్ టీఏ ట్రెజరర్ జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గందే సంతోష్ కుమార్ లు అభినందించారు.






## పనకబండ'లో బి.ఆర్.ఎస్ ఇంటింటికి ప్రచారం

**మోత్కూరు, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
మండలంలోని పనకబండ గ్రామంలో బిజెపి బలపర్చిన బి.ఆర్.ఎస్. సర్పంచ్ అభ్యర్థి లోతుకుంట రేణుకబి అనిల్ బి.ఆర్ఎస్. బిజెపి నాయకులతో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రేణుక మాట్లాడుతూ పనకబండ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు.తాను నిరుపేద కుటుంబం నుంచి రాజకీయాలకు వచ్చానని, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని , అందుకు ఎన్నిక అధికారులు తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# అవినీతి, దోపిడీ రాజకీయాలకు స్వస్తి పలుకుదాం

- కాటేపల్లి బీజేపీ సర్పంచ్ అభ్యర్థి భూరేడ్డి రేణుక జనమేజయ రెడ్డి
- డబ్బు మద్యం లేకుండా ఎన్నికలో బరిలో
- గ్రామ యువత ప్రజలంతా మావైపే ఉన్నారు
- మా గ్రామ రాజకీయాల్లో నూతన విధానానికి నాంది పలుకుతున్నాం
- డబ్బు పంచిన వారి లక్ష్యం దోచుకోవడమే ఉంటుంది సేవ చేయలేరు
- గత పాలకులు గ్రామాన్ని కాలుష్య కోరల్లో నెట్టివేశారు
- నా బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని మోడల్ గ్రామ పంచాయితీగా మారుస్తా
- డ్రగ్స్,ఇంకా యువత చెడు వ్యసనాల బారిన పడకుండా చర్యలు , యువత అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా
- సినియర్ నాయకులకు కాదు కమిట్మెంట్ ఉన్న యువతకు కూడా ప్రజలు ఒకసారి అవకాశం ఇవ్వండి
- గెలిచిన ఓడిన కాటేపల్లి ప్రజల వెంటే ఉంట గ్రామ సమస్యలపై నిరంతరం కొట్లాడతా
- మోటకొండూరు మండలంలోనే నూతన ఎజెండా తో ఎన్నికల బరిలో ఉన్న టిడిపి బలపరచిన బిజెపి సర్పంచ్ అభ్యర్థి భూరేడ్డి రేణుక జనమేజయ రెడ్డి

**మోటకొండూరు,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో దాదాపు అన్ని గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లకు డబ్బు,మద్యం ఎరగా చూపి గెలవాలని చూస్తుంటే యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన టిడిపి బలపరచిన బీజేపీ సర్పంచ్ అభ్యర్థి భూరేడ్డి రేణుకా జనమేజయ రెడ్డి మాత్రం డబ్బు మద్యం లేకుండా ఎన్నికల్లో కి వచ్చారు. సాధారణంగా డబ్బు లేకుండా రాజకీయాలు చేస్తాం అంటే డబ్బు లేని వాళ్ళు ఏమో అని అనుకోవడం సహజం కానీ హా దంపతులు ఆర్థికంగా బాగా స్థిరపడిన వారే వారికి సొంతంగా బిజినెస్ లు ఉన్నాయి. వారి ప్రత్యర్థులు కాంగ్రెస్,బి ఆర్ ఎస్ అభ్యర్థుల పంచే డబ్బు,మద్యం కంటే కూడా ఎక్కువే పంచగల శక్తి సామర్థ్యాలు వారికి ఉన్నాయి.కానీ పదవి కోసం డబ్బులు పంచిన వారు ఎవ్వరూ కూడా గ్రామం కోసం పని చేయలేరు అనే నినాదాన్ని వేరు బలంగా నమ్ముతున్నారు.నిజానికి అదే నిజం గతంలో పరిపాలించిన పాలకుల తీరే దానికి నిదర్శనం కాబట్టి ఓట్ల కోసం డబ్బు పెట్టుబడి పెట్టిన వారు తిరిగి వారి డబ్బు ఎలా రాబట్టుకోవాలని చూస్తారు తప్ప గ్రామానికి సేవ చేయరు అనేది కూడా వాస్తవమే.కాబట్టి డబ్బు, మద్యం లేకుండా ఎన్నికల బరిలో ఉన్న నన్ను గెలిపించి నా




బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని వారు ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.ఆదివారం వారికి మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ కాటేపల్లి గ్రామానికి వచ్చి వారి గెలుపు కోసం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. వారి ప్రచారంలో పాల్గొన్న వారు కూడా స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు అని వారు మీడియా కు తెలిపారు.ఈ సంధర్భంగా సర్పంచ్ అభ్యర్థి భూరేడ్డి రేణుక జనమేజయ రెడ్డి మాట్లాడుతూ మా వెంట ప్రచారానికి గ్రామ ప్రజలు బహిరంగంగా రాకున్నా వారు మాకు మద్దతుగానే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.వారి మద్దతు అంత ఓట్ల రూపంలో మాపై మొగ్గు చూపించి మమ్మల్ని గెలిపిస్తారని మాకు నమ్మకం ఉందని అన్నారు.మేము పదవి కోసం రాజకీయాల్లోకి రాలేదని గ్రామానికి సేవ చేయాలని వచ్చామన్నారు.గెలిచిన ఓడిన ప్రజలే వెంటే ఉంటామని తెలిపారు.గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు.

### ఒక్క అవకాశం ఇవ్వండి : గ్రామానికి సేవ చేస్త- భూరేడ్డి రేణుకా జనమేజయ రెడ్డి

సర్పంచ్ గా ఒక్క ఛాన్స్ ఇస్తే కాటేపల్లి గ్రామానికి సేవ చేస్త గ్రామంలో డ్రైనేజీ,నీటి వసతి, విద్యుత్, విధిలైట్ ల, సమస్యలు లేకుండా చూస్తాను,ప్రతి రోజు గ్రామ సమస్యలపై అరా తీసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాను. ప్రజలకు హాని కలిగించే ఫ్యాక్టరీ లను ముసివేసేలా ప్రయత్నం చేస్తాను. కొత్తవి రాకుండా చూస్తాను.గ్రామ పంచాయతీ కి వచ్చే ప్రతి పైసా కూడా లెక్కలు చూపిస్తాను.గ్రామంలో జరిగే గ్రామ దేవతల పండుగలను అందరి నిర్ణయం మేరకు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తాను. గ్రామంలో లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తాను. యువతనీ చెడు దారి పట్టిస్తున్న డ్రగ్స్,లాంటి పదార్థాలు ఊర్లోకి రాకుండా చర్యలు తీసుకొని యువత చదువు,ఇంకా ఉపాది అవకాశాల కోసం కృషి చేస్తాను.

### పట్నంలో ఉంటే సర్పంచ్‌కి పోటీ చేయొద్దా

మేము హైద్రాబాద్ ఉండేది నిజమే అయినప్పటికీ త్వరలోనే ఊర్లోకి రాబోతున్నం ఈ ఎన్నికల్లో గెలిచిన ఓడిన కూడా మేము ఊర్లో రావడం మాత్రం ఖాయం.కాబట్టి సర్పంచ్ గా గెలిపిస్తే ఊర్లో ఉండి మంచి పరిపాలన అందిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను.ఓడిపోతే ప్రతిపక్షంగా ఉంటు గ్రామ సమస్యలపై గెలిచిన వారితో కొట్లాడి గ్రామాన్ని అభివృద్ధి అయ్యేలా చూస్తానని అన్నారు.ఎన్నికల్లో హైదారాబాద్ లో ఉండేవాళ్ళం ఓట్లు మాత్రం పనికివస్తాయి కానీ వారు పోటీలో ఉంటే మాత్రం పనికిరారా అనేది ప్రజలు ఒక సారి ఆలోచించు కోవాలి ..

### కాటేపల్లి ప్రజలు చైతన్యవంతమైన ప్రజలు

కాటేపల్లి ప్రజలు ఛాల చైతన్య వంతమైనా వాళ్ళు ఎంధుకు అంటే మేము డబ్బు,మద్యం లేకుండా పోటీలో ఉంటున్నాం అంటే ఛాల మంది మాకు మద్దతు తెలిపారు.డబ్బు,మద్యం,కులం,మతం అంటూ రాజకీయాలు చేస్తూ పోతే గ్రామాలు అభివృద్ధి కావు సేవ చేసే వారికే అవకాశం ఇవ్వాలని వారు కూడా మా వెంటే ఉన్నారు.ఇంకా మేము ఉన్నత విద్యావంతులం కాబట్టి గ్రామాన్ని మోడల్ గ్రామ పంచాయితీ గా తీర్చి దిద్ది గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తాం.కాబట్టి మా బ్యాట్ గుర్తు పై ఓటు వేసి గెల్పించాలని కోరుతున్నాం..

# ఆదరించండి.. గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

### సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా : మునగపాటి నవీన్

**మహేశ్వరం సర్పంచ్ అభ్యర్థి మునగపాటి నవీన్‌ను గెలిపించాలని కోరిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మహేశ్వరం, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలంలోని పి ఎస్ వై కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి, పాల్గొన్నారు. మాట్లాడుతూ, మహేశ్వరం గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా మునగపాటి నవీన్‌ను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మునగపాటి నవీన్ సుప్రసిద్ధుడు, గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే వ్యక్తి అని పేర్కొన్నారు. ఇలాంటి అర్హత కలిగిన అభ్యర్థి మీ గ్రామంలో ఉండటం గర్వకారణమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి, మునగపాటి నవీన్‌తో



పాటు 14 మంది వార్డు సభ్యులను గెలిపించి, మహేశ్వరం గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ప్రజలను



కోరారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామానికి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**కోరుట్ల, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** కథలాపూర్ మండలం పెగ్గర్ల గ్రామంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలను చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ ఆ అయ్యప్ప యొక్క కరుణ కటాక్షాలు అందరికీ మెండుగా కలగాలని తెలిపారు, అలాగే నూతనంగా గ్రామ సర్పంచిగా ఎన్నికైనటువంటికుంటాల లక్ష్మి, నరేష్, గారికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధిపై ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేరుస్తూ ఎల్లవేళలా ప్రజల కొరకై పాటుపడుతూ గ్రామ అభివృద్ధిలో చురుగ్గా పాల్గొనాలని అందుకు కావలసిన సహకారాలు అందించడంలో తాను వెన్నుదన్నుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల్ కాంగ్రెస్ నాయకుడు కాయితి



నాగరాజ్, రాష్ట్ర చేనేత కార్యవర్గ సభ్యుడు పులి హరిప్రసాద్, మండల కార్యవర్గ సభ్యుడు జవాజి రవి, బొమ్మెన గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు కారపు గంగాధర్, లవన్ కుమార్, అంజా గౌడ్, తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరేగుడెం ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వండి : అభివృద్ధి చేస్తా

**కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్**

**ఐలన్న సహకారంతో గ్రామానికి అధిక నిధులు తెస్తా**

**కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**మీ సేవకుడిగా పని చేస్తా**

**మోటకొండూరు,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్త అని మోటకొండూరు మండల అరేగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్ ముదిరాజ్ అన్నారు . సోమావారం వారు గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహింస్తూ తమ కత్తెర గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలని ప్రలోభాలకు గురి చేసి ఇతర పార్టీల వాళ్ళు గెలవాలని చూస్తున్నారని అన్నారు.నేను ఎలాంటి స్వార్థం లేకుండా సేవ చేయడానికి ముందుకు వస్తున్న అని అన్నారు.నన్ను సర్పంచ్ గా



గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్త అని అన్నారు.అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామం అభివృద్ధి అవుతుంది అని ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే అయిలన్న సహకారంతో నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్త అని



అన్నారు.నాకు ఎలాంటి అధికారం పదవి లేనప్పుడే గ్రామాల్లో పలు సమస్యలపై పోరాడనని నేను సర్పంచ్ గా గెలిస్తే గ్రామ అభివృద్ది హే లక్ష్యంగా పని చేస్త అని తెలిపారు.అరేగూడెం గ్రామస్థులు ఒక్క అవకాశం నాకు ఇవ్వాలని నా కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అలాగే కాంగ్రెస్ ,సిపిఎం బలపరచిన వార్డు సభ్యులను కూడా గెలిపించాలని కోరారు.






# అరూర్ మెయిన్ రోడ్డుపై డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి

**వలిగొండ, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** డీసీఎం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో మెయిన్ రోడ్ పై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచారం గ్రామానికి చెందిన కూకట్ల హరీష్ వలిగొండ నుండి తొర్రూరు కు వెళ్తుండగా సోమవారం అరూరు గ్రామం మెయిన్ రోడ్డు వద్ద అజాగ్రత్తగా, అతివేగంగా వచ్చిన డిసిఎం ఢీకొనడంతో మృతిచెందారు. మృతుడి సోదరుడు కూకట్ల సతీష్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.

# లింగయ్యకు అభినందనలు

**రామన్నపేట, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** రామన్న పేట మండల పరిధిలోని వెల్లంకిలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉత్కంఠ భరితంగా సాగిన 4వ వార్డు పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలో బిఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థి సండ్ల లింగయ్య 79 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈయన మార్చి,2025లో ఆదిజాంబవ యువ జన సంఘం అధ్యక్షుడిగా, ఇప్పుడు వార్డ్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. దాంతో నెలల వ్యవధిలో రెండు పదవులు చేపట్టారని సంఘం పెద్దలు, స్థానికులు అభినందించారు.



# సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే పులిమామిడి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బుక్క పాండురంగ రెడ్డి**

**ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**

**పులిమామిడి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బుక్క పాండు రంగారెడ్డి**

**మహేశ్వరం, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే పులిమామిడి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పులిమామిడి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బుక్క పాండు రంగారెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా కందుకూరు మండల



కేంద్రం పులిమామిడి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఇంటింటికి తిరుగుతూ ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామంలో సిసి రోడ్లు లైట్లు, డ్రైనేజీ మౌలిక వసతులకు కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి



భారీ మెజార్టీతో గెలిపించాలని పాండురంగ రెడ్డి ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఒత్తుల నారాయణ,పాల్గొన్నారు .

# ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ పాత్రికేయ మిత్రులకు ఆత్మీయ సన్మానం

**కోరుట్ల, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి, జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు చిరు సన్మానం,



ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం,ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్, ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్, రాధారపునర్సయ్య, బద్రి సృజన్, వనతడుపుల సంజీవ్, ఆకులరంజిత్,వి.ఆర్.భార్గవ్,రాధాకృష్ణ, శ్రీశైలం, లను ఆలయ సమితి స్వామి వారి శేష వస్త్రం తో సన్మానించి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు చిదురాల నారాయణ గురుస్వామి, ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి, జుంబర్తి రమేష్ స్వామి, మాజీ ఎంపీపీ తోట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# సిఐటియు 18వ ఆలిండియా మహాసభలు జయప్రదం చేయండి

**నాంపల్లి, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు 2025 డిసెంబర్ 31, జనవరి 1, 2, 3,4, తేదీలలో విశాఖపట్నంలో జరుగుతున్నాయి ఈ మహాసభలు జయప్రదం కావాలని ఈరోజు దేశవ్యాప్తంగా వాడవాడనా సిఐటియు జెండా ఆవిష్కరణలు ఇండ్లపైన జెండా ఆవిష్కరణలు కార్మిక వాడల్లా జెండా ఆవిష్కరణ చేసుకోవడం జరిగింది అదే సందర్భంగా నాంపల్లి సిఐటియు మండల కార్యాలయం ముందు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత గారు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత మాట్లాడుతూ ఐక్యత పోరాటం నినాదంతో 1970లో సిఐటియు ఏర్పడినప్పటి నుండి దేశంలో కార్మిక వర్గ హక్కుల కోసం అనేక పోరాటాలు చేసింది సిఐటియు అని అన్నారు సిఐటియు కేవలం కార్మికుల హక్కులే కాకుండా రైతాంగం వ్యవసాయ కార్మికులు సామాజిక సంఘాల పోరాటాలకు సంఘీభావంగా అండగా నిలుస్తుందని వారన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతుంది ప్రస్తుతం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే విధంగా 2020 సంవత్సరంలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పార్లమెంటులో చట్టం తెచ్చి నాలుగు లేబర్ కోడ్లను అమలుకు ప్రయత్నిస్తుంది ఈ విధానాలకు వ్యతిరేకంగా గత ఐదు సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్మిక పోరాటాలు ఫలితంగా వాటిని నివారించుగలుగుతున్నాం. కానీ మోడీ సర్కార్ కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతుంది. బిజెపి మోడీ సర్కార్ అని వారు ఆందోళన చెందారు భవిష్యత్ పోరాటాలకు విశాఖ పట్టణంలో జరిగే ఆలిండియా మహాసభలు మరిన్ని పోరాటాలకు రూపకల్పనగా నిలుస్తాదని వారు అన్నారు ఈ మహాసభలు జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య, బూడిగ యాదగిరి, ఆశా వర్కర్స్ యూనియన్ మండల్ నాయకురాలు కోరే లలిత, ఏదులళ్ళ కవిత, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(సిఐటియు)మండల నాయకులు అబ్బనబోయిన వెంకటయ్య, నాంపల్లి నరేష్, జుంకీలాల్, రవితేజ, బిక్షమయ్య, వట్టి కోటి వెంకటయ్య, నాంపల్లి వెంకటయ్య, కొమ్ము కొండల్, తదితరులు పాల్గొన్నారు.








# పట్టణంలో సిఐటియు అఖిలభారత మహాసభల జెండావిష్కరణలు

### కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతాం: సిఐటియు

**నల్లగొండ,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
సిఐటియు అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 జనవరి 1,2, 3, 4 తేదీలలో విశాఖపట్నంలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ లు పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు జాతీయ కమిటీ పిలుపుమేరకు మహాసభల ప్రచార క్యాంపెన్లో భాగంగా సిఐటియు నాయకుల కార్యకర్తల ఇండ్లపైన, కార్మికుల పని ప్రదేశాలలో జెండావిష్కరణలో కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలోని ఎఫ్సిఐ, బేవరేజెస్, ఎలక్ట్రిసిటీ స్టోర్, నలగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ, రామగిరి అడ్డా ,ఆర్టీసీ బస్టాండ్, సుందరయ్య సొసైటీ, పవర్లూమ్ పద్మనగర్, ఇండస్ట్రియల్ ఏరియా,చర్లపల్లి, మున్సిపల్ ఆఫీసు, రఘురాం కాంప్లెక్స్, మరియు సిఐటియు పట్టణ కార్యాలయాల దగ్గర జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో జరుగుతున్న జాతీయ మహాసభలలో 29 రాష్ట్రాల నుండి సుమారు 1000 మంది ప్రతి నిధులు ఐదు రోజులపాటు కేంద్ర ప్రభుత్వ విధానాలపై చర్చించి పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులు రద్దు చేసే వరకు మతోన్మాద ,కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, సమాన పనికి సమాన వేతనం అమలు కోసం, క్షేత్రస్థాయి నుండి కార్మికులలో చైతన్యం తీసుకువచ్చి పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల పట్ల కార్మిక వర్గం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, కార్పొరేట్, భహుళ జాతి సంస్థలకు ఊడిగం చేయడానికి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు.
ఈ రోజు నుండి డిసెంబర్ 31 వరకు మహాసభల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

పట్టణంలో పలుచోట్ల జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో వివిధ రంగాల నాయకులు, కార్మికులు అద్దంకి నరసింహ, గంజి నాగరాజు, సలివోజు సైదాచారి, పాక లింగయ్య, కందుల నరసింహ, కే శ్యాంసుందర్, పల్లె నగేష్, గంజి రాజేష్, కత్తుల యాదయ్య, ఆవుల అనురాధ, మిర్యాల శ్రీవాణి, వెంబడి వెంకన్న, వనపర్తి సోములు, మన్నె శంకర్, బొమ్మకంటి లక్ష్మీపతి, ధనమ్మ, సాగర్ల మల్లయ్య వేముల వెంకన్న, లింగస్వామి పెండెం బుచ్చి రాములు, చిట్టిపోలు వెంకటేశం, శ్రీనివాస చారి, పెరిక కృష్ణ ,పందుల లింగయ్య, పేర్ల సంజీవ జీడిమెట్ల నరసింహ దర్శనం ఎల్లమ్మ శంకర్ వీరబాబు, నకరికంటి సత్తయ్య మాంద్ర శ్రీనివాస్ జక్కల సాయికుమార్ ,నల్లబోతు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కొండూరు గ్రామ అభివృద్ధికై

# సిపిఎం సర్పంచ్ అభ్యర్థిని గెలిపించండి..

### గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు

**చౌటుప్పల్, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా, అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడే , బి ఆర్ ఎస్ పార్టీ, బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి ఎలక రాజు యాదగిరి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్ అన్నారు. చిన్న కొండూరు గ్రామ లో నీటి కరువు నివారించడంలో, హైస్కూలు బిల్డింగ్ నిర్మాణంలో, గ్రామంలో ఇళ్ల స్థలాలు, పెన్షన్లు ఇప్పించడంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో, నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడంలో, రోడ్లు డ్రైనేజీలు, గ్రామంలో బోర్లు, వేయించి అనునిత్యం ప్రజా సమస్యల తో పనిచేస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎలక రాజు యాదగిరి గారిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, చిన్న కొండూరు ,గ్రామ కార్యదర్శి చింతల సుదర్శన్, నాయకులు చింతపల్లి నర్సిరెడ్డి, చెరుకు రమేష్ ,ఎలక రాజు ఉపేందర్ ,తెగుల శ్రీను, పగిళ్ల జంగారెడ్డి, పగడాల బిక్షం, చెక్క శ్రీను, తదితరులు పాల్గొనడం జరిగింది.










# ఎస్‌పీఎస్ హైస్కూల్‌లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

**హైదరాబాద్, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
కొంపల్లిలోని ఎస్‌పీఎస్ హై స్కూల్లో సిల్వర్ జూబ్లీ సందర్భంగా వార్షికోత్సవం 'సంకల్ప్ 2025'ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల కట్టుబాటును స్పష్టంగా చాటింది.

పాఠశాల ప్రాంగణం క్రీడాస్ఫూర్తి, యువత ఉత్సాహంతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.
నాలుగు హౌస్‌ల విద్యార్థుల అద్భుతమైన మార్చ్‌పాస్ట్‌తో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం సంప్రదాయ దీప ప్రజ్వలన చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా వైస్ ప్రెసిడెంట్, డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సాయిలేష్ సంపతి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపిక సంపతి, హెడ్ మిస్ట్రెస్ వై. శారద హాజరయ్యారు.
ఈ సందర్భంగా డాక్టర్ సాయిలేష్ సంపతి మాట్లాడుతూ.. ""సంకల్ప్' అంటే దృఢ సంకల్పం.

ఈ రోజు మా విద్యార్థులు తమ ఉత్సాహభరితమైన పాల్గొనడంవల్ల ఆ సంకల్పాన్ని సాకారం చేశారు. క్రమశిక్షణ, విలువలు, మానవ ఉత్తమతను పెంపొందిస్తూ ఎస్‌పీఎస్ హై స్కూల్ యువకులకు నిరంతరం ప్రేరణనిస్తోంది" అని తెలిపారు.




# ఘనంగా వమిశెట్టి నరేష్ పుట్టినరోజు వేడుకలు

### పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆత్మీయ మిత్రులు..

**బాలానగర్, డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
బాలానగర్‌లో వమిశెట్టి నరేష్ జన్మదిన వేడుకలు ఘనంగా సాయంత్రం బాలానగర్ లో ఉన్న ఆత్మీయ సభ్యుల ఆధ్వర్యంలో శాలవతో సత్కరించి కేక్ కటింగ్ ఘనంగా చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు, వారికి సభ్యులందరూ పూల బొకేలు ఇచ్చి



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆత్మీయ సభ్యులు కోరుకున్నారు.ఈ పుట్టినరోజు సందర్భంగా వమిశెట్టి నరేష్ గారు మాట్లాడుతూ ఆత్మీయ మిత్రుల ఆధ్వర్యంలో బర్త్ డే సందర్భంగా నాకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపినా టీం మెబేర్స్ కి నా తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతల అని సంతోష వ్యక్త్యం చేశారు.ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చక్రాల భాస్కర్,దంతురి శ్రీనివాస్,అరవింద్,వెంకటేష్,సురేష్,బాషా,ప్రవీణ్,తదితరులు పాల్గోని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా చెన్నకేశవ స్వామి కళ్యాణం

**గట్టుప్పల,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):**
గట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామంలో పెద్దమ్మ గుట్టపై కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గోదా సమేత చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవతో మొదలైన పూజా కార్యక్రమంలో స్వామివారికి పంచామృత అభిషేక ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమ కార్యక్రమాలు






నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత చెన్నకేశవ స్వామికి కన్నుల పండువగా వేద పండితులు బ్రాహ్మణ శ్రీ మాడా పాపయ్య శర్మ, పవన్ శర్మ మంత్రోచ్చారణ చే కల్యాణోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వర్కాల అశోక్, ఆలయ చైర్మన్ గుర్రం సతీష్ చంద్ర, రవికుమార్, విజయ రంగారావు,సర్పంచ్ సింగం వెంకటేశం, మాజీ ఎంపీటీసీ గొరిగె సత్తయ్య, గిరి నరసింహ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**నల్లగొండ,డిసెంబర్ 15(వార్త వేదిక సూర్య):** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడవ విడత ఎన్నికలు జరగనున్న దేవరకొండ డివిజన్లోని మండలాలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మీ సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈనెల 11 , 14 తేదీలలో నల్గొండ, చండూరు, మిర్యాలగూడ డివిజన్లలో రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా ఈనెల 17న దేవరకొండ డివిజన్ పరిధిలోని చందంపేట, చింతపల్లి, దేవరకొండ, గుడిపల్లి, గుండ్లపల్లి, గుర్రంపోడు,



కొండమల్లేపల్లి, నేరేడుగొమ్ము, పీఏపల్లి మండలాలలోని 2206 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో చేపట్టడం జరిగింది .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, డీఈవో బిక్షపతి, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, తదితరుల ఆధ్వర్యంలోర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.కాగా 3 వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 2647 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఇతర 2959 మంది ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. ఇందుకుగాను మొత్తం 2206 బృందాలు అవసరం కానున్నాయి.ఈ- జిల్లా మేనేజర్ దుర్గారావు, ఎన్ఐసి ప్రతినిధి ప్రేమ్, తదితరులు ఈ ర్యాండమయ్యేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.





# బాలీవుడ్ వైపు కాంతారా..కాంత చూపు

కాంతార చాప్టర్ 1 సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది. కాంతార చాప్టర్ 1 చిత్రంలో యువరాణి కనకవతి అనే ప్రతినాయిక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రుక్మిణి, తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా హిట్ ఇచ్చిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నట్లు వెల్లడించింది.తెలుగు, కన్నడ చిత్రసీమలకు ఇప్పటికే పరిచయమైన ఈ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమిళ చిత్రాల్లోనూ క్రేజీ ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్‌పై తన ఆసక్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన రుక్మిణి, హిందీ భాషతో తనకున్న అనుబంధమే అక్కడ నటించాలనే తపనకు కారణమని చెప్పింది. హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'హిందీ నాకు చిన్నప్పటి నుంచే పరిచయం ఉన్న భాష. మా కుటుంబానికి సైనిక నేపథ్యం ఉండటంతో, వివిధ కంటోన్మెంట్ల మధ్య అనుసంధాన భాషగా హిందీ ఉండేది. అందుకే ఆ భాషపై నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పటివరకు హిందీలో నటించే అవకాశం రాలేదు. కానీ, ఆ భాషలో నా ప్రతిభను నిరూపించుకోవాలని చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాను' అని తెలిపింది.రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ 1 విడుదలై సంచలన విజయం సాధించగా, ఇందులో రుక్మిణి వసంత్ ప్రతినాయిక పాత్రలో కనిపించి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఆమె అందచందాలు, నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రస్తుతం ఈ సినిమా విజయం ఇచ్చిన ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన రుక్మిణి, త్వరలో కాంతార టీమ్ అంతా కలిసి విజయోత్సవాన్ని జరుపుకుంటామని వెల్లడించింది. ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ సహా దేశం నలుమూలల నుంచి వస్తున్న స్పందనలు తనను ఎంతో ఉత్సాహపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాలీవుడ్ ఎంట్రీతో పాటు దక్షిణాది భాషల్లోనూ రుక్మిణి వసంత్ కెరీర్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## ఫీమేల్ సెంట్రిక్ రోల్‌లో

# భాగ్యశ్రీ

మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ స్జబెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్‌ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



# లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ విడుదల వాయిదా

తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు ప్రదీప్ రంగనాథన్. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ యాక్టర్ ఇప్పటికే డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో మంచి హిట్స్ ఖాతాలో వేసుకున్నాడు. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న చిత్రం లవ్ ఇన్సురెన్స్ కంపెనీ. ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నాడు.ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ చిత్రాన్ని డిసెంబర్ 18న విడుదల చేయాలనుకున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా రిలీజ్ వాయిదా పడ్డది. మూవీ త్వరలోనే విడుదల కానుందని యూఎస్ డిస్టిబ్యూషన్ కంపెనీ అధికారికంగా ప్రకటించింది. అయితే కొత్త తేదీ ఎప్పుడనేది మాత్రం చెప్పలేదు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజా టాక్ ప్రకారం ఈ మూవీని వాలెంటైన్ వీక్‌లో వచ్చే ఫిబ్రవరిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార నిర్మిస్తుంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, కృతి శెట్టి, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని హింట్ ఇచ్చారు విఘ్నేశ్ శివన్ టీం.





# 552 కోట్లు వసూలు చేసిన దురంధర్

కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది బాలీవుడ్ మూవీ 'ధురంధర్'. డిసెంబరు 5న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.552 కోట్లు వసూలు చేసింది. ఈ విజయంపై హీరో రణ్‌వీర్ సింగ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. 'అదృష్టానికి మంచి అలవాటు ఉంది. సమయానికి తగ్గట్టు అది మారుతూ ఉంటుంది. కానీ, ఓర్పు చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. తన గత చిత్రాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసినట్టు అనిపిస్తోంది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్'ది ప్రస్తుతానికి నాలుగో స్థానం. 'కాంతార: చాప్టర్ 1' తొలి స్థానంలో, 'ఛావా' ద్వితీయ స్థానంలో, 'సైయారా' తృతీయ స్థానంలో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ సినీ ప్రముఖులనూ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాని మెచ్చిన వారిలో అల్లు అర్జున్ ఒకరు. నిడివి ఎక్కువైనా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని ఈ సినిమా మూడున్నర గంటలతో మరోసారి రుజువైంది. హీరో రణ్‌వీర్‌తోపాటు కీలక పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాకు ఈ సినిమాతో మరింత పేరొచ్చింది. ఈ సినిమాలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నటించిన మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధురంధర్' ట్రైలర్‌లాంటిదని, అసలు సినిమా 'ధురంధర్ 2' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచారు. సీక్వెల్‌లో రణ్‌వీర్ నటన మరో స్థాయిలో ఉంటుందన్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో తన పాత్రకు స్కోప్ ఎక్కువ అని మాధవన్ తెలిపారు.

## 'ప్రేమలు' బ్యూటీతో

# సూర్య సినిమా...

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా షూటింగ్ పూర్తయినట్లు తెలుస్తోంది. సూర్య 46వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను ఈ ఏడాది మే నెలలో హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లాప్ కొట్టి సినిమాను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం.

మలయాళంలో 'ప్రేమలు' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. బాలీవుడ్ నటి రవీనా టాండన్, సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

'సూరారై పోట్రు' తర్వాత సూర్యతో మళ్లీ పనిచేస్తున్నానని, ఆ సినిమా ఆల్బమ్ ఎంత స్పెషల్‌గా నిలిచిందో, ఈ సినిమా ఆల్బమ్ కూడా అంతే ప్రత్యేకంగా ఉంటుందని జీవీ ప్రకాశ్ గతంలోనే ధీమా వ్యక్తం చేశారు. నిమిష్ రవి సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈ చిత్రాన్ని 2026 వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**